క్లుప్తంగా

'మీసాల'కు ఎస్సెస్సీ మిత్రుల సన్మానం



సుభాష్‌నగర్: నగరంలోని బాపూజీ వచనాలయం ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించిన మీసాల సుధాకర్‌రావును మాణిక్‌భవన్ స్కూల్ 1976–77 ఎస్సెస్సీ విద్యార్థుల మిత్ర బృందం మోటూరి మురళీ అధ్యక్షతన బుధవారం సన్మానించింది. సేవ చేయాలనే మంచి ఆలోచనతో బాపూజీ వచనాలయం ఎన్నికల్లో పోటీ చేసి ఘన విజయం సాధించడం తామందరికీ సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మోటూరి మురళీ, నరేందర్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి ఎంపీడీవోకు..



డిచ్‌పల్లి: డిచ్‌పల్లి ఎంపీడీవో రవీందర్ దీర్ఘకాల సెలవుపై వెళ్తున్నందున మండల ప్రత్యేకాధికారి యోహాన్, ఎంపీవో శ్రీనివాస్ గౌడ్ ఆయనను బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఏపీవో మంజుల, ఉపాధి హామీ సిబ్బంది, జీపీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. డిచ్‌పల్లి ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్ బాధ్యతలు స్వీకరించారు.

బ్రాహ్మణ సంక్షేమానికి సహకరించాలి



నిజామాబాద్ రూరల్: బ్రాహ్మణుల సంక్షేమానికి సహకరించాలని కోరుతూ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కిరణ్ దేశ్‌ముఖ్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును హైదరాబాద్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలో బ్రాహ్మణ భవనం, వేద పాఠశాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం మంత్రిని సన్మానించారు. కార్యక్రమంలో రొట్టె సురేశ్ శర్మ, పుల్కల్ రమేశ్, జయంత్ రావు, కోస్లి చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



సిరికొండ: మండల కేంద్రానికి చెందిన వంచ రమేశ్‌రెడ్డి కుటుంబ సభ్యులను రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ బుధవారం పరామర్శించారు. రమేశ్‌రెడ్డి భార్య భూలక్ష్మి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. దీంతో రమేశ్‌రెడ్డితో పాటు ఆయన కుమారుడు సందీప్‌రెడ్డిని పరామర్శించి ఓదార్చారు. భూలక్ష్మీ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పార్టీ నాయకులు పారిపల్లి గంగారెడ్డి ఉన్నారు.

విద్యార్థుల క్షేత్ర స్థాయి పర్యటన



సిరికొండ: మండల కేంద్రంలోని కిడ్స్‌పార్క్ పాఠశాలకు చెందిన విద్యార్థులు బుధవారం క్షేత్ర పర్యటనకు వెళ్లారు. వ్యవసాయం గురించి తెలుసుకోవడానికి పొలాల వద్దకు వెళ్లారు. ఉపాధ్యాయురాలు గంగామణి పంటల సాగు విధానంపై విద్యార్థులకు వివరించారు. కరస్పాండెంట్ జాకీర్, హెచ్‌ఎం ఆసిఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



సిరికొండ: మండలంలోని ముషీర్‌నగర్‌కు చెందిన బాధితురాలు స్రవంతికి సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ తరఫున చైర్మన్ రూ. పది వేల ఆర్థికసాయం చేశారు. బాధితురాలి భర్త గతంలో మృతి చెందగా కుమార్తె ఇటీవల మృతి చెందింది. ఆమె దీనస్థితితో బాధపడుతుండటంతో నర్సయ్య ఆర్థిక సాయం అందించారు. ఆయన అందించిన నగదును గ్రామస్తులు బాధితురాలికి బుధవారం అందజేశారు. నాయకులు దేగావత్ మోహన్, గురిజెల నరేందర్, బట్టు బల్‌రాం తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే షురూ

- బల్దియాలో మొత్తం 57,631 దరఖాస్తులు
- సర్వేచేస్తున్న 60 మంది సిబ్బంది
- మొబైల్ యాప్‌లో వివరాల నమోదు
- క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్న అడిషనల్ కమిషనర్



మున్సిపల్ కార్పొరేషన్ భవనం

నిజామాబాద్ సిటీ: నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతోంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన సందర్భంగా ఇండ్లు లేనివారికి ఇస్తామని ప్రకటించింది. లబ్ధిదారులు ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 57,631 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు గుర్తించారు.

సర్వే ప్రక్రియ షురూ..

ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు సేకరించేందుకు మున్సిపల్ సిబ్బంది సర్వే చేపట్టారు. నగరంలోని 60 డివిజన్లలో డివిజన్ల వారీగా సర్వేను చేపడుతున్నారు. ఇందు కోసం బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బందిని నియమించారు. ఒక్కొక్కరికి ఒక్కో డివిజన్ బాధ్యతలు అప్పగించారు. దీంతో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న ఫారంలో ఇచ్చిన మొబైల్ నంబర్‌కు ఫోన్‌చేసి వారున్న చోటుకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు.

బిల్లు కలెక్టర్లే బాధ్యులు

సర్వే చేస్తున్న వివరాలను కచ్చితంగా నమోదు చేయాలి. అందులో ఏవైనా తప్పులు దొర్లితే సంబంధిత బిల్లు కలెక్టర్లదే బాధ్యత అవుతుంది. లబ్ధిదారుల ప్రస్తుత స్థితిని స్వయంగా పరిశీలించి వారి నివాస స్థలం, వాటి వివరాలు అందులో నమోదు చేస్తున్నారు.



ముబారక్‌నగర్‌లో సర్వేను పర్యవేక్షిస్తున్న అడిషనల్ కమిషనర్ శంకర్



51వ డివిజన్‌లో సర్వే చేస్తున్న సిబ్బంది

దరఖాస్తు చేసుకున్నవారికే..

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే సర్వే చేస్తున్నారు. లబ్ధిదారుల వివరాలు ఉంటేనే వారి మొబైల్ నంబర్ ఆధారంగా వివరాలు సేకరించి యాప్‌లో నిక్షిప్తం చేస్తున్నారు. కొత్త వారికి మాత్రం అవకాశం లేదు.

యాప్‌లో నమోదు చేస్తున్నాం



ఇందిరమ్మ ఇళ్ల సర్వే బాధ్యతలు నాకు ఇచ్చారు. నా మొబైల్‌కు దరఖాస్తుదారుల పేర్లు, వివరాలు వచ్చాయి. వారికి ముందుగా ఫోన్‌చేసి వెళ్తున్నాను. వివరాలు యాప్‌లో నమోదుచేస్తున్నాం. ఇప్పటివరకు సర్వేలో ఇబ్బందులు కాలేదు.

– రాము, వర్క్ ఇన్‌స్పెక్టర్

వివరాల నమోదుకు మొబైల్ యాప్

ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాల నమోదుకు ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇళ్లు' అనే యాప్‌ను తయారు చేసింది. బిల్లు కలెక్టర్లకు యూజర్ ఐడీ, పాస్‌వర్డు కూడా అందించింది. బిల్లు కలెక్టర్లు తమ మొబైల్ ఫోన్‌లో ఈ యాప్‌ను వేసుకుని యూజర్ ఐడీ, పాస్‌వర్డు ద్వారా మాత్రమే యాప్ ఓపెన్ అవుతుంది. యాప్ ఓపెన్ చేయగానే వారికి కేటాయించిన లబ్ధిదారుల వివరాలు అందులో ఉంటాయి. అందులోని మొబైల్ నంబర్‌కు ఫోన్‌చేసి వారున్న ఇంటికి వెళ్లి వారి వివరాలు సేకరిస్తున్నారు. మొబైల్ యాప్‌లోనే వివరాలు నమోదు చేసుకుంటున్నారు. అక్కడే వారున్న చోటే ఫొటో తీసి యాప్‌లో అటాచ్ చేస్తున్నారు. అన్ని వివరాలు పూర్తిగా ఉంటేనే లబ్ధిదారుడి వివరాలు పూర్తి అవుతాయి.



యాప్ లాగిన్, పాస్‌వర్డు

వారంలో పూర్తి చేస్తాం



ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు ప్రభుత్వం వారం రోజుల గడువు విధించింది. డివిజన్ల వారీగా సిబ్బందిని కేటాయించాం. ఇప్పటి వరకు 2 వేల వరకు పూర్తయ్యాయి. వారంలో సర్వే పూర్తిచేస్తాం. నేను నేరుగా క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తున్నాను.

– ఎన్ శంకర్, మున్సిపల్ అడిషనల్ కమిషనర్

కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు, కార్మికులు

డిచ్‌పల్లి: రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా టీయూసీఐ ఆధ్వర్యంలో బుధవారం డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్, జిల్లా నాయకులు మురళి మాట్లాడుతూ.. జీపీ కార్మికులు కొన్ని నెలలుగా వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో జీపీ కార్మికులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం మండల ప్రత్యేకాధికారి యోహాన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మోహన్, సాయిబాబా, జీపీ కార్మికులు రమేశ్, గంగాధర్, సాయిలు, గంగారాం, కిషన్, సుజాత, రాజేశ్వర్, నవీన్, సుమన్, శ్రీకాంత్, దుర్గ, పోసాని తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

మోపాల్: పారిశుధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మొదటి ప్రాధాన్యత ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఆ వాగ్దానాన్ని నెరవేర్చాలని ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకన్న డిమాండ్‌చేశారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు ధర్నా నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని, కార్మికుల వేతనాల కోసం ప్రత్యేక గ్రాంట్ కేటాయించాలని పేర్కొన్నారు. మల్టీపర్పస్ కార్మికులకు పీఎఫ్, ఈఎస్‌ఐ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్ సాయాగౌడ్, కార్మికులు రాజు, సాయిలు, పోశెట్టి, పోసాని, సాయవ్వ, రాజమణి, గంగాధర్, కార్మికులు పాల్గొన్నారు.



మోపాల్‌లో వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

సందడిగా సీఎం కప్ క్రీడలు



మల్లారంలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీవో



జక్రాన్‌పల్లిలో విజేత జట్టుకు షీల్డ్‌ను అందజేస్తున్న ఎంపీడీవో



ఇందల్వాయిలో..

నిజామాబాద్ రూరల్/ ధర్పల్లి/ జక్రాన్‌పల్లి/ ఇందల్వాయి: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా క్రీడాకారులను వెలికితీసేందుకు గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్–2024 పోటీలు గ్రామాలు, మండలాల్లో సందడిగా మారాయి. నిజామాబాద్ మండలంలోని మల్లారం ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీడీవో సుబ్రహ్మణ్యం బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ముగిశాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంపీడీవో బాలకృష్ణ, ఎంఈవో శ్రీనివాస్, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జక్రాన్‌పల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలు ముగిశాయి. పోటీల్లో ఓవరాల్ చాంపియన్‌గా పడకల్ జట్టు నిలిచింది. అనంతరం విజేత జట్లకు ఎంపీడీవో సతీశ్‌కుమార్ షీల్డ్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, ఎంపీవో యూసుఫ్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, నాయకులు వసంత్‌రావు, సుర్భిర్యాల్ ప్రసాద్, వినోద్, పీడీలు గంగామోహన్, గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఇందల్వాయిలో కొనసాగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలు ముగిశాయి. విజేత జట్లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, ఎంపీడీవో లక్ష్మారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఆనంద్ బహుమతులను అందజేశారు. పీఈటీలు భూపతి, రాజేశ్వర్, సురేశ్, రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా గీతా జయంతి



శ్లోకాలు ఆలపిస్తున్న ఆదిత్య స్కూల్ విద్యార్థులు

నిజామాబాద్‌అర్బన్/ నిజామాబాద్ రూరల్/ సిరికొండ: నగరంలోని సూర్యనగర్‌లో ఉన్న ఆదిత్య స్కూల్‌లో బుధవారం గీతా జయంతిని ఘనంగా నిర్వహించారు. శివాజీ సేవాసమితి అధ్యక్షుడు లక్ష్మణ్, హెచ్‌ఎం ప్రకాశ్ భగవద్గీత గొప్పతనంపై, శ్లోకాలు పఠణంపై కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు శ్లోకాలు ఆలపించారు. కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వయస్సుతో సంబంధం లేకుండా అందరూ చదవాల్సిన పవిత్ర గ్రంథం భగవద్గీత అని గీత భవనం అధ్యక్షుడు ఎంఎస్ నరసింహచార్యులు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అఖిల భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలి గీత భవనంలో గీత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. 18అధ్యాయాలు 700 శ్లోకాలు గల భగవద్గీత ఉపనిషత్తుల సారం, నిత్య పారాయణ సుమ గ్రంథమని అన్నారు. భక్తివికాసం పెంపొందించడానికి గీత భవనం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రతి శుక్రవారం గీత సత్సంగం, ప్రతి పౌర్ణమి నాడు గీత యజ్ఞం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు నరేందర్ రావు షిండే, కార్యదర్శి మేడిచర్ల ప్రభాకర్ రావు, ఉపాధ్యక్షుడు యోగా రామచంద్రం, కోశాధికారి అరెట్టి లక్ష్మీనారాయణ, సభ్యులు వెంకట స్వామి, బొడ్డు దయానంద్, జనగామ చంద్రశేఖర శర్మ, షేర్ల దయానంద్, ఇస్కాన్ జిల్లా ప్రతినిధి ప్రభుదాస్, గంగాస్థాన్ వివేకానంద ధ్యాన కేంద్రం ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

సిరికొండ మండలంలోని పెద్దవాల్గోట్‌లో ఉన్న ఇస్కాన్ ఆలయంలో గీతా జయంతిని వైభవంగా నిర్వహించారు. ఇస్కాన్ ప్రతినిధి గౌర చంద్రదాస ప్రభుజీ భగవద్గీత విశిష్టతను భక్తులకు వివరించారు. విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, ఆధ్యాత్మిక పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో రసానంద ప్రభుజీ, భక్తులు పాల్గొన్నారు.



పెద్దవాల్గోట్‌లో ప్రవచనాలు వినిపిస్తున్న గౌరచంద్రదాస ప్రభుజీ



జిల్లా కేంద్రంలో మాట్లాడుతున్న వక్తలు

జిల్లాకు చేరిన అయ్యప్ప స్వాములు

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వాములు రాజ్‌కుమార్, విక్రంగౌడ్, రాజేందర్, మహేశ్, నందకిశోర్ శబరిమలకు అక్టోబర్ 26న పాదయాత్రగా వెళ్లి తిరిగి బుధవారం జిల్లాకు చేరుకున్నారు. వీరికి అయ్యప్ప భక్తులు ఘన స్వాగతం పలికారు. పాదయాత్రలో ఎలాంటి ఆటంకాలు కలుగలేదని, స్వామి వారి దర్శనం కలగడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి ఆరట్టు



సిరికొండ: మండలంలోని గడ్కోల్‌లో అయ్యప్ప స్వామి ఆరట్టును బుధవారం వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తులను వాహనంలో ఉంచి గ్రామంలో శోభాయాత్ర చేపట్టారు. పేటా తుల్లై ఆడుతూ తన్మయత్వంతో స్వాములు నృత్యాలు చేశారు. హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

దత్తాత్రేయుడిని భక్తితో పూజించాలి



నిజామాబాద్ రూరల్: దత్తాత్రేయ స్వామిని నిష్టతో పూజిస్తే సకల దోషాలు తొలగుతాయని దత్తోపాసకులు ఇప్పకాయల హరిదాస్ స్వామీజీ పేర్కొన్నారు. ఈ నెల 15న దత్తపౌర్ణమిని పురస్కరించిని జిల్లా కేంద్రంలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయాల్లో తెల్లవారు జాము నుంచి సాయంత్రం వరకు ఆలయ ఆవరణలో హోమం, ప్రత్యేక పూజలు ఉంటాయని అన్నారు. భక్తులు ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,700	వెండి(కిలో)	95,000
22 క్యారెట్స్	72,612		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	50	70
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	25	40
బీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	35	60	ఆలుగడ్డ	35	50
బీర్నీసుకాయ	35	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	30	60	గోబిపువ్వు	50	90
వంకాయ	10	20	బీట్‌రూట్	50	90
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	35	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	35	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	25	50
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.15, 2.00,6.00,10.00
స్క్రీన్-2	పుష్ప-2(తెలుగు)-1.00,4.45,9.10
స్క్రీన్-3	పుష్ప-2-11.00,3.10,7.00,10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.15 2.20 6.25,10.30
స్క్రీన్-2	పుష్ప-2(తెలుగు)-9.30,1.35, ,5.40, 9.45
స్క్రీన్-3	పుష్ప-2(తెలుగు)-10.00,2.05, 6.10, 10.15
స్క్రీన్ -4	పుష్ప-2(తెలుగు)-9.45,1.50, 5.55, 10.20
లలితామహల్	కేసీఆర్(తెలుగు)
దేవి	పుష్ప-2(తెలుగు)
నటరాజ్	పుష్ప-2 (హిందీ)
విజయ్	పుష్ప-2 (తెలుగు)

గణితంపై పట్టు సాధించాలి



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న నిర్వాహకులు

నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులు గణితంపై పట్టు సాధించాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. బుధవారం నగరంలో న్యూఅంబేడ్కర్ భవన్‌లో తెలంగాణ గణిత ఫోరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గణిత ప్రతిభా పరీక్ష పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ తరఫున అన్ని పాఠశాలలకు అవసరమయ్యే గణిత పుస్తకాలను ఉచితంగా అందిస్తామని తెలిపారు. అనంతరం డీఈవో అశోక్ మాట్లాడుతూ.. గణితం చాలా సులువైన సబ్జెక్ట్ అని అన్నారు. ఏ ఉద్యోగానికైనా రాసే పోటీ పరీక్షల్లో గణితం తప్పకుండా ఉంటుందన్నారు. చిన్న వయస్సు నుంచే గణితంపై పట్టు సాధించాలన్నారు. గురుకృప ఫౌండేషన్ ఎంపిక చేసిన ఐదుగురు ఉత్తమ గణిత ఉపాధ్యాయులకు గణితరత్న పురస్కారంతో సన్మానం చేశారు. పోటీ పరీక్షల ఫలితాలను విడుదల చేసి రాష్ట్రస్థాయికి ఎంపికై న పిల్లలను అభినందించి వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు ఆర్వీఎన్ గౌడ్, సాయారెడ్డి, గణిత ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి గంట అశోక్, దారా చంద్రశేఖర్, కాంతారావు, గోపాలకృష్ణ, శ్రీనివాస్, రమేశ్, వెంకటేశ్వరరెడ్డి, ఎం సాయిలు, సీవీఆర్ నారాయణ, జి రమేశ్, పరమేశ్వర్, కె రమేశ్, వీరేందర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

శబరిమలకు ప్రత్యేక బస్సులు

ఆర్మూర్‌టౌన్: ఆర్టీసీ ఆర్మూర్ డిపో ఆధ్వర్యంలో శబరిమలకు వెళ్లే అయ్యప్ప స్వాములకు బస్‌రేట్లను ఆర్టీసీ భారీగా తగ్గించిందని డిపో మేనేజర్‌రవి కుమార్ తెలిపారు. శబరికి వెళ్లే పట్టణ పరిసర అయ్యప్పస్వాములు ఆర్మూర్ డిపోలో బస్‌లను బుకింగ్ చేసుకోవాలని ఆయన కోరారు.

విగ్రహాల ఊరేగింపు

వర్ని: మండలంలోని సిద్దాపూర్ తండాలో గురువారం ఉదయం శివాలయం ప్రారంభో త్సవం సందర్భంగా గ్రామంలో దేవతామూర్తులను గ్రామస్తులు బుధవారం ఊరేగింపు చేపట్టారు. ఆలయం వద్ద వేద పండితులు దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చే శారు.

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



బోధన్‌రూరల్: విద్యుత్ ప్రమాదాలపై రైతులు అప్ర మత్తంగా ఉండాలని బోధన్ ట్రాన్స్‌కో డీఈ ఎండీ ముక్తార్ అన్నారు. విద్యుత్ శాఖ బోధన్ రూరల్ సెక్షన్ ఆధ్వర్యంలో బుధవారం ఫాండుతర్పా శివారులో రైతుల పొలాల్లో 'విద్యుత్ శాఖ – రైతుల పొలంబాట' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు, వ్యవసాయ కూలీలకు విద్యుత్ ప్రమదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆరుగాలం శ్ర మించి సాగు చేసే అన్నదాతలకు మెరుగైన సేవలు అందించేందుకు తాము కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఓవర్ లోడ్ సమస్యలను అధిగమించేందుకు కరెంట్ బోర్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడీఈ నాగేశ్ కుమార్, ఏఈ నా యిని కృష్ణ, లైన్ ఇన్‌స్పెక్టర్ సుందర్‌రావు, జనార్దన్, ఫోర్‌మన్ పెంటయ్య చారి, లైన్‌మన్‌లు బాల్‌రాజ్, నాగేశ్, రైతులు సుబ్బారెడ్డి, చెన్నరెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, గంగారాం తదితరులు పాల్గొన్నారు.